



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం 01 డిసెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


హిందూ ధర్మం కోసం ఒకరిని
# ఆశ్రమాలకు ఇవ్వండి

**హిందూ మతం రక్షణకు నేను తయారు చేస్తాను**





బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : హిందూ ధర్మం కోసం వారి రక్షణ కోసం కుటుంబానికి ఒకరిని ఆశ్రమాలకు దత్తత ఇవ్వాలని అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు విరజానంద స్వామి పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠంలో హిందూ సమ్మేళన సభ అమ్మవారి శాల అధ్యక్షుడు సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఒకరు ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదం పక్కన పెట్టి హిందూ బంధువులు బిడ్డలను కణాలని సూచించారు. అంతకుముందు వేలాదిగా తరలివచ్చిన హిందూ సోదరులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాలుగు రోడ్ల కూడలి నుంచి కోలాటాలు సాంస్కృతి కార్యక్రమాలు జరుపుకుంటూ సభా ప్రాంగణం ..మిగతా 2పేజీలో

పుష్పగిరిలో రెండు అరుదైన బ్రహ్మసూత్ర
# శివలింగాలు గుర్తింపు

**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పుష్పగిరి పంచనదీ క్షేత్రంలో రెండు అత్యంత అరుదైన బ్రహ్మసూత్ర శివలింగాలు ఉన్నట్టు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గాలిగోపురం సమీపంలోని శ్రీ గంగాధరేశ్వర స్వామి ఆలయ శివలింగం, అలాగే శివాలపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ శివలింగంలపై ప్రత్యేకమైన బ్రహ్మసూత్ర నిలువు రేఖలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు, సాధారణంగా శివలింగాలపై ఈ రకమైన గీతలు ఉండవని, ఇవి అత్యంత అరుదుగా కనిపించే ప్రత్యేక లక్షణాలని వివరించారు, వేదాంతంలో బ్రహ్మసూత్రాలు


2లో





# ముసురు!

**జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

- అప్రమత్తంగా ఉన్న జిల్లా అధికార యంత్రాంగం
- జిల్లా కేంద్రంలో రెస్క్యూ బృందాలు రెడీ
- అత్యవసర విభాగాల్లో సిబ్బందికి సెలవులు రద్దు
- ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశాలు
- కలెక్టర్‌తో హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్

కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్

దిత్వా తుఫాన్ కారణంగా జిల్లాలో ముసురుపట్టింది. ఒక మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఒకటి రెండు మండలాల్లో మినహా జిల్లావ్యాప్తం వర్షం కురిసింది. దిత్వా ఇంకా నైరుతి బంగాళాఖాతం ప్రస్తుతానికి ఇది కారైకాల్ కి 100 కి,మీ., పుదుచ్చేరికి 110 కి.మీ, చెన్నైకి 180కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. నేడు తీరం దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల సంస్థ హెచ్చరిస్తోంది. దీని ప్రభావం జిల్లాపై కూడా ఉండటంతో జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. దీంతో జిల్లా యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. హోంమంత్రి అనిత కూడా రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించార. రెండు రోజులు అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. కాగా దిత్వా ప్రభావం జిల్లాపై కనిపిస్తోంది. ఆదివారం మిగతా 2పేజీలో

**హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్...**

నేడు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలి. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత..



భారీ సంఖ్యలో వైసిపి నుంచి
# టిడిపిలోకి చేరిక

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైసిపి నుంచి భారీ సంఖ్యలో టిడిపిలోకి 500 కుటుంబాలు చేరాయి. వీరిని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి ఆహ్వానం పలికి, పార్టీ కండువా ధరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఆకర్షితులై భారీ సంఖ్యలో టిడిపిలోకి రావడం, నియోజకవర్గ అభివృద్ధికి శుభపరిణామన్నారు. దీంతో టిడిపికీ పూర్వ వైభవం సంతరించుకుందని తెలిపారు. ఆదివారం వేంపల్లె పట్టణానికి చెందిన మైనారిటీ




వీరికి ఆహ్వానం పలికి కండువా కప్పిన ఇంచార్జీ బిటెక్ రవి

- పార్టీ అభివృద్ధికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం
- టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి

2లో

ప్రజల సంక్షేమమే...
# ప్రభుత్వ ధ్యేయం

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ మున్సిపల్ మండల క్లస్టర్ యూనిట్ మరియు బూతు స్థాయి నాయకులకు కార్యకర్తలకు పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బిటెక్ రవి పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు ..మిగతా 2పేజీలో



నేడు విద్యా సంస్థలకు
# సెలవు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: దిత్వా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు డిసెంబర్ 01వ తేదీన (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ ఓపెన్ క్యాటగిరిలో 3కెరన్ కాంపిటీషన్లో మొదటి స్థానం సాధించిన కడప అమ్మాయి

### పి.ఎస్.శివమల్లి రెడ్డి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో 3 కె. రన్ కాంపిటీషన్‌లో వైయస్సార్ కడప జిల్లా అమ్మాయి పి.ఎస్. శివమల్లిరెడ్డి మెడల్ సాధించింది. ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ హైదరాబాదులోని బేగంపేట్ సంజీవ్ పార్క్ లో జరిగిన 3 కె. రన్ 2025 పోటీలలో మొదటి స్థానం కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దకుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్పగారి భాస్కర్ రెడ్డి, సావిత్రి ల కుమార్తె శివమల్లి రెడ్డి ఓపెన్ క్యాటగిరి 3 కిలోమీటర్ల పరుగు పందెంలో మెడల్ గెలుచుకుంది.తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరి ఛాంపియన్ షిప్‌లొ పెద్ద సోమప్ప గారి శివమల్లి రెడ్డి చూపిన అసమాన ప్రతిభ పై పులివెందులోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఓపెన్ క్యాటగిరి 3 కిలోమీటర్ల పరుగు పందెంలో మొదటి స్థాన సాధించి కడప జిల్లా ప్రతిష్టను తెలుగు రాష్ట్రాల వేదికపై చాటి చెప్పిన పెద్ద సోమప్ప గారి శివమల్లిరెడ్డి కి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. నవంబర్ 23 వ తారీఖున హైదరాబాదులో ఐదు కిలోమీటర్ల పరువు పందెంలో బంగారు పథకం సాధించింది. శివమల్లిరెడ్డి ఒకే నెలలో అందులో పది రోజుల లోపల రెండు పథకాలు సాధించిన పట్ల, పలువురు మేధావులు రాజకీయ నాయకులు, అధ్యాపకులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## భారీ సంఖ్యలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక

(మొదటి పేజీ తరువాయి)

నేత మొండోడు గౌస్, బాబా, అబ్దుల్ వాహీద్, సుబహాన్, హబీబ్ ఆధ్వర్యంలో పక్కీర్ పల్లి, మదీనాపురం, బిడాలమిట్ట ప్రాంతాలకు చెందిన దాదాపు 500 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆ కుటుంబాలు వెల్లడించారు. అలాగే పార్టీ బలోపేతం, అభివృద్ధికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, గౌరవ దక్కుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా కృషి చేద్దామని బిటెక్ రవి పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి, డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, జిఎన్‌ఎస్ఎస్ ద్వారా కాలేటి వాగుకు నీరు తెప్పించి, స్థానిక పాపాగ్ని నదికి నీటిని విడుదల చేస్తామన్నారు. దీంతో తాగు, సాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకం ద్వారా ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఎక్కువ లబ్ధిపొందారని, టిడిపి కూటమి ప్రభుత్వం వీరికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, అమర్నాథరెడ్డి, శ్రీదేవి, జగన్నాథరెడ్డి, మల్లికార్జున, రామాంజనేయరెడ్డి, పుష్పనాథ్ రెడ్డి, తెలంగాణ వలి, నామా వేమకుమార్, మహమ్మద్, డక్కారమేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పగిరిలో రెండు అరుదైన బ్రహ్మసూత్ర శివలింగాలు గుర్తింపు

### భారతదేశంలో అత్యంత అరుదైన బ్రహ్మసూత్ర లింగాలు పుష్పగిరిలోనే

### రెండు శతాబ్దాల నాటి బ్రహ్మసూత్ర శివలింగాల వెలికితీత

### చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్

(మొదటి పేజీ తరువాయి)



పరమార్థం, మోక్షమార్గాన్ని సూచిస్తాయని, వ్యాసమహర్షి రచించిన 555 బ్రహ్మసూత్రాలు ఆధ్యాత్మికతలో విశిష్ట స్థానం కలిగి ఉన్నాయని తెలిపారు, బ్రహ్మసూత్ర శివలింగ దర్శనం వెయ్యి సార్లు ఆలయ దర్శనం చేసిన ఫలితంతో సమానమని పురాణోక్తిని గుర్తు చేశారు, శివాలపల్లి కాశీ విశ్వేశ్వర లింగంపై మధ్యలో స్తూపాకార నిలువురేఖ, దాని కింద పార్శ్వ వంపుల గీతలు ఉండగా, పుష్పగిరి గంగాధరేశ్వర లింగంపై కోణీయ నిలువు రేఖలు, వాటి క్రింద వంపుతిరిగిన గీతలు ఉన్నట్లు తెలిపారు, ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప వాచస్పతి డాక్టర్ శివనాగిరెడ్డి ప్రకారం, కాశీ విశ్వేశ్వర శివలింగం 10వ శతాబ్దానికి, గంగాధరేశ్వర శివలింగం 13వ శతాబ్దానికి చెందినవన్నారు..

# తుఫాన్..ముసురు!

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారు జామునుంచి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ముసురుపట్టి జడివాన పడుతోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా చిత్తడి వాతావరణం నెలకొంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్లన్ని బురదగా మారిపోయాయి. దీంతో ప్రజలు ఇళ్ళనుంచి బయటకు వచ్చేందుకు అసక్తి చూపడం లేదు. అయితే అధికార యంత్రాంగం మాత్రం అప్రమత్తంగా ఉంది. రెవెన్యూ, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ వంటి అత్యవసర విభాగాల్లో అధికారులకు..సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. సిబ్బంది మొత్తం క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నారు. భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. నదులు..వాగులు..వంకలు..కాల్వల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో రెస్క్యూ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయంతో పాటు ఆర్డీవో ఆఫీసులు, మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా 125.6 మి.మీటర్ల వర్షం కురవగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మరో 55.6 మి.మీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు చెబుతున్నారు. తుఫాన్ తీరం దాటిన తరువాత దాని ప్రభావం జిల్లాపై మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

**హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్...**

దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. ఆదివారం నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ నేడు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హోంమంత్రి స్పష్టం చేశారు.

కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హోర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హోంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో మనమందరం క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు ప్రతి నెల ఒకటో తేదీన జరిగే పింఛన్ల పంపిణీలో నీ ఏరియా పరిధిలో జరిగే పింఛన్ పంపిణీలో వృద్ధులకు వితంతువులకు మరియు దివ్యాంగులకు పింఛన్లు అందేలా చూడాలన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు

## హిందూ ధర్మం కోసం ఒకరిని ఆశ్రమాలకు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)



చేరుకున్నారు. హిందుత్వం అంటే మతం కాదని భారతీయ సంస్కృతిలో భాగమని అందులో గొప్ప దేశభక్తిఉందని ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి శివ కుమారస్వామి పేర్కొన్నారు. ఈ మహాసభకు తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి మండలాధ్యక్షుడు వీరనారాయణరెడ్డి పోల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాంబశివారెడ్డి శివ యాదవ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలంలో నేడు 7106 మందికి పింఛన్లు పంపిణీ

### 3 కోట్ల5 లక్షల 59 వేల రూపాయలు

### ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నేడు దువ్వూరు మండలంలో 7106 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7106 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మూడు కోట్ల ఐదు లక్షల 59 వేల రూపాయలు పంపిణీ చేనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 130 మంది సచివాలయ సిబ్బందితో నేడు సోమవారం ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### సీఐ రమణ



**తొండూరు మేజర్‌న్యూస్:** తొండూరు మండలం మల్లెల గ్రామంలో పులివెందుల రూరల్ సీఐ రమణ, ఎస్ఐ ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో పోలీసులు అదివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమను ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపు అట్లూరు మండల సర్వసభ్య సమావేశం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం రేపు అనగా మంగళవారం ఉదయం10:30 గంటలకు స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహిస్తున్నట్లు అట్లూరు మండల ఎంపీడీవో వెంగముని రెడ్డి ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు ఈ సమావేశానికి వివిధ శాఖల మండల అధికారులు సమగ్ర నివేదికతో హాజరుకావాలని ఈ సమావేశంలో అన్ని శాఖలపై చర్చ జరుగుతుందని మండల ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ, ఎంపీపీ, పిఎసిఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి తప్పకుండా సమావేశంలో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

### టూ టౌన్ సి.ఐ సదాశివయ్య




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టూ టౌన్ సి.ఐ సదాశివయ్య సూచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో ఉన్న వారికి సి.ఐ సదాశివయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి మూడు కిలోల వెండి గొడుగు వితరణ



**పులివెందుల మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో వెలసిన శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం సోమవారం జరగనుంది. ఇందులో భాగంగా అయ్యప్ప స్వామికి మేడ ఈశ్వరయ్య, సరస్వతమ్మ దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో మూడు కిలోల వెండి గొడుగును చేయించారు. ఆదివారము ఉదయము మెడ ఈశ్వరయ్య ఇంటి వద్ద నుండి మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో గురుస్వామి సుబ్బారెడ్డి, శివారెడ్డి, ఆలయ అర్చకులు రుద్రమూర్తిలు గ్రామోత్సవముగా మెయిన్ బజార్, పాత బస్టాండ్, అమ్మవారి శాల వీధి, గుంతపజారు మీదుగా శ్రీ మిట్ట మల్లిక స్వామి ఆలయానికి వెండి గొడుగును తీసుకువచ్చారు. దీని విలువ దాదాపు 4.5 లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందాలి

## టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు అందించే దిశగా పార్టీ మున్సిపల్, మండల, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు ముందుకు వెళ్లాలని టిడిపి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తేదీ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అన్ని రకాల పింఛన్దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లాలోని పార్టీ కుటుంబ సభ్యుడు వారి, వారి పరిధిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గురుకుల పాఠశాలలో బాలికలకు రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని బాలికల గురుకుల పాఠశాల లో బాలికల లకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివ కేశవమ్మ మాట్లాడుతూ ప్రతి మనిషి రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి బాలిక నిత్యం పౌష్టికాహారం తుసుకొంటూ ఆరోగ్యం గా ఉండాలని, రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే జంక్, ఫాస్ట్ ఫుడ్ లాంటి ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులకు వివరించారు. అలాగే ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరు చదువు లో రానించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ విద్యార్థులకు పెట్టె కోడిగుడ్లు, నాసిరకం పాలపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కడప జిల్లా ,పులివెందుల పట్టణం, బాకరపురం ప్రాంతంలో ఉన్న సాంఘిక సంస్థ సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆదివారం ఉదయం హాస్టల్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వసతులు, భోజన నాణ్యత, నిర్వహణ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించిన ఆయన ఇక్కడ నెలకొన్న సమస్యలపై, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులకు పెట్టె కోడిగుడ్లు సరఫరా చేస్తుండటం గమనించిన ఎమ్మెల్సీ గారు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లల ఆరోగ్యంపై ఇలాంటి నిర్లక్ష్యం అసహనీయమని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న పాలలో నాణ్యత లోపం ఉన్నట్టు నిర్ధారించిన ఆయన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వసతి గృహంలోని మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గదుల పరిశుభ్రత, మంచినీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు ఉన్నాయని గుర్తించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారంపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఐటీఈ సందర్భంగా అధికారులు తమ బాధ్యతలను నిర్లక్ష్యంగా నిర్వర్తించడం తీవ్రంగా ఖండించిన ఆయన, ఇటువంటి నిర్లక్ష్యం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఇతర హాస్టళ్లను కూడా సమగ్రంగా తనిఖీ చేస్తామని, ఎక్కడైనా అవినీతి, నిర్లక్ష్యం చోటుచేసుకున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం ప్రథమ ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రికి దీనిపై స్పష్టమైన దృష్టి, పటిష్ట సంకల్పం ఉన్నాయని, కూటమీ ప్రభుత్వం సంక్షేమ రంగం బలోపేతానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లక్ష సంతకాల సేకరణ

## ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు మార్చుకోవాలి - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రొద్దుటూరు లో లక్ష సంతకాల సేకరణ చేశామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలతో కలిసి సేకరించిన లక్ష సంతకాల ప్రజాభిప్రాయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారీ స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ మెడికల్ కాలేజ్ లు ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలని, ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని తమ అభిప్రాయాలను సంతకాల రూపంలో వ్యక్తం చేశారని వివరించారు. ప్రొద్దుటూరు లో తమకు 50 నుంచి 60 వేల సంతకాల లక్ష్యాన్ని అప్పగించినా, ప్రజల స్పందన నేపథ్యంలో లక్ష సంతకాలు సేకరించామని తెలిపారు. మున్సిపల్ 41 వార్డులు, 30 గ్రామపంచాయతీలు, ప్రతి గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. త్వరలోనే ఈ సంతకాలను జిల్లా కేంద్రానికి పంపనున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల విద్య, వైద్యం ఖరీదు పెరిగే ప్రమాదం ఉందని విమర్శిస్తూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను గుర్తుంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల స్పందనతో ఉత్తేజితమైన వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు మరిన్ని సంతకాలు సేకరించి మెడికల్ కాలేజీలు ప్రజలకు అందుబాటులో ఉంచేలా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం మండల వైసీపీ అధ్యక్షులు బానా కొండారెడ్డి, పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షులు వెలవలి శేఖర్ రెడ్డి, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు గజ్జల కళావతి, వైసీపీ నాయకులు శౌరి సుభాష్ రెడ్డి, జాకీర్ ఖాన్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్. మన్సూర్ ఇలాహి పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్పస్వామి లక్షార్చన మహోత్సవం

## ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, గణపతి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పెన్నానది తీరంలో వున్న శ్రీ అయ్యప్పస్వామిఆలయంలో ఆదివారం అయ్యప్పస్వామి లక్షార్చన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి ఉత్సవమూర్తికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప, వెంకటేశ్వర హెూమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతిని సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, లక్ష్మీదేవి ఉత్సవ మూర్తులను సుందరమైన సెట్టింగ్లలో కొలువుదీర్చారు. దాదాపి 1500 మందికి పైగా అయ్యప్ప స్వామి దీక్షధారులు లక్షార్చన మహోత్సవంలో పాల్గొని పసుపు, కుంకుమ, పూలు, భస్మం, పూజా ద్రవ్యాలతో లక్షసార్లు స్వామివారిని మనసారా అర్చించి శరణు వేడుకున్నారు. అలాగే అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తికి ఘనంగా రథోత్సవాన్ని నిర్వహించారు. లక్షార్చన సందర్భంగా దాదాపు 30 వేల మందికి పైగా భక్తులకు స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు స్వామి అయ్యప్ప సేవాసంఘం ప్రతినిధులు, దీక్షదారులు, పోలీసులు, ఆర్సీపీఈ విద్యార్థులు, వలంటీర్లు సేవలందించారు. అలాగే మరకతలింగానికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు, అష్టాదశ శక్తిపీఠాలకు, నవరత్నలింగానికి. జలలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కాగా లక్షార్చన మహోత్సవం కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, సభ్యులు ఆయనను సన్మానించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





సూర్య www.suryaa.com
సోమవారం 01 డిసెంబర్ 2025

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

## జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లాలో అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రమునకు ఫిర్యాదుల పరిష్కారానికి రావద్దని సూచించారు. ఫిర్యాదుదారులు వారి సమస్యలను మీకోసం, ఏపీ, జి ఓ వి, ఇన్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దిత్వా"తుపాను కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్

## ముందస్తుగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం అభినందనీయం : యుటిఎఫ్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత పట్ల జిల్లా కలెక్టర్ శ్రీధర్ సోమవారం ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ప్రకటించడం అభినందనీయమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మదన విజయకుమార్ తెలిపారు. దిత్వాతుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,మరియు అంగన్వాడీ కేంద్రాలకు డిసెంబర్ 01వ తేదీన (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అన్నారు.డిసెంబర్ 01 వ తేదీన జిల్లా లోని అన్ని పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

# అర్జునుడికి కృష్ణుడు గీతను ఉపదేశించిన రోజే గీతా జయంతి

## నేడు గీతా జయంతి మహోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భగవద్గీత పుట్టిన రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా గీతా జయంతిని జరుపుకుంటారు. కురుక్షేత్ర యుద్ధ సమయంలో అర్జునుడికి కృష్ణుడు గీతను ఉపదేశించడం జరిగింది. పంచాంగం ప్రకారం చూసినట్లయితే ప్రతి ఏడాది మార్గశిర మాసం శుక్లపక్ష ఏకాదశి నాడు గీతా జయంతిని జరుపుకుంటాము. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో గీతా జయంతి కూడా ఒకటి. భగవద్గీత పుట్టిన రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా గీతా జయంతిని జరుపుకుంటారు. కురుక్షేత్ర యుద్ధ సమయంలో అర్జునుడికి కృష్ణుడు గీతను ఉపదేశించడం జరిగింది. గీతా జయంతి రాముడు సీతా వివాహ ధర్మం, గౌరవం, శాశ్వత ప్రేమకు ప్రత్యేకంగా జరుపుకుంటారు. శ్రీమద్ భగవద్గీత జననానికి గీతా జయంతి ప్రతీక. గీతా జయంతి చాలా పవిత్రమైన రోజు. ఆ రోజున శ్రీకృష్ణుని ప్రత్యేకించి ఆరాధిస్తారు. భగవద్గీత పారాయణం చేస్తే ఎంతో మంచి జరుగుతుందని చాలామంది నమ్మకం. అలాగే గీతా జయంతి నాడు చేసే దానధర్మాలకు కూడా విశేష ఫలితాలు లభిస్తాయి. ఓం కృష్ణాయ నమః, ఓం శ్రీ కృష్ణ శరణం మమ అనే మంత్రాలను జపిస్తే మంచిది.

**గీతా జయంతి నాడు అద్భుత యోగాలు**

ఈసారి గీతా జయంతి నాడు శివవాస యోగంతో పాటు అభిజిత్ ముహూర్తం కూడా ఉంది. ఈ యోగాల సమయంలో కృష్ణుడిని ఆరాధిస్తే, కృష్ణుడి అనుగ్రహంతో సంతోషంగా ఉండొచ్చు. కోరికలు కూడా నెరవేరుతాయి.

**గీతా జయంతి నాడు ఈ ప్రత్యేక పరిహారాలను పాటించండి**

కృష్ణుడి ఫోటో లేదా విగ్రహం ముందు దీపారాధన చేసి ధూప, దీప, నైవేద్యాలను సమర్పించండి. గీతా జయంతి ఉపవాసం ఉంటే కూడా మంచిది. కృష్ణుడి అనుగ్రహంతో సంతోషంగా ఉండొచ్చు. సాత్విక ఆహారాన్ని తీసుకోండి. సాత్విక ఆహారం తినడం వలన మనసు, శరీరం రెండు ఆరోగ్యంగా ఉంటాయి. పేదలకు వస్త్రాలు, డబ్బు, ఆహారం వంటివి దానం చేస్తే పుణ్యఫలితం లభిస్తుంది. తులసి పూజ చేస్తే కూడా విశేష ఫలితాన్ని పొందవచ్చు.శివ-పార్వతులను గీతా జయంతి నాడు ఆరాధించడం వలన సకల సంతోషాలు కలుగుతాయి.

ఈ రోజు 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనే మంత్రాన్ని జపిస్తే కృష్ణుని అనుగ్రహంతో సంతోషంగా ఉండొచ్చు.



# ఘనంగా భారత రాజ్యాంగ పరిరక్షణ- మన బాధ్యత అవగాహన సదస్సు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మూవ్ మెంట్ ఫర్ పీస్ జస్టిస్ ఆధ్వర్యంలో స్థానిక జిన్నా రోడ్డు లోని ఎంపీజే ఆఫీస్ నందు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ - మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశక సూత్రాలు సమానత్వపు, స్వేచ్ఛ స్వాతంత్ర్యపు, దోపిడిని నివారించే, మత స్వాతంత్ర్యపు, విద్యా సాంస్కృతిక, రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు. ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఉండాలి అన్నారు. చివర్లో సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి రఫీ, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్, ఫర్హాన్, రవి, పుల్లారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర పంటలతో.. నిరంతర లాభాలు

## ఉద్యాన తోటల్లో.. పూలు, కూరగాయలు, అపరాల పంటలసాగు
## సూక్ష్మసహజ పద్ధతుల్లో సత్ఫలితాలు అందుకుంటున్న రైతులు
## రోజు వారీ దిగుబడి, ఆదా వ్యయం తో రైతుల ఆర్థిక పరిపుష్టి

**కడప, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అంతరపంటల సాగుకు వాతావరణ పరిస్థితులు,నీటి వసతులు, ఈ ప్రాంత నేలలు అనుకూలం గా ఉండడంతో ఆ దిశగా రైతులు మొగ్గు చూపుతున్నారు.ముఖ్యంగా ఒక పంటతో నష్టపోతే రెండో పంట ద్వారానైనా ఆదాయం పొందేందుకు అంతర పంటల సాగు చేస్తున్నారు.

ముఖ్యంగా ఉద్యాన పంటలైన పండ్ల తోటల్లో పలు రకాల అంతర పంటలు కొన్ని రోజుల్లోనే మరికొన్ని నెలల్లోనే దిగుబడిని ఇస్తున్నాయి.

రైతులు ఎన్ని పంటలు పండించిన రక రకాల రూపంలో రైతులు నష్టాలు చూస్తూనే ఉన్నారు. వాతావరణ మార్పులు,ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవడానికి సాగుబడిలో రైతులు అనేక పద్ధతులు అవలంభించాల్సి ఉంది. పెరిగిన వ్యవసాయ పెట్టుబడుల దృష్ట్యా.. సేద్యం కష్ట సాధ్యమైన నేపథ్యంలో సాధారణ పంటకు తోడు.. మరో ఆదాయ మార్గంగా అంతర పంటలపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. అంతర పంటలుగా వాణిజ్య పంటలైన అపరాల పంటలను, వివిధ రకాల కూరగాయలు, పూల సాగు చేపట్టి లాభాలు ఆర్జిస్తున్నారు.

వైఎస్ఆర్ కడప జిల్లాలో.. 45, 214 హెక్టార్లలో వివిధ రకాల వ్యవసాయ పంటలు, 58,382 హెక్టార్లలో ఉద్యాన పంటలు, సాగులో ఉండగా.. దాదాపు 20% వ్యవసాయ, 60% పైగా ఉద్యాన పంటల్లో.. అంతర పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని కమలాపురం, పులివెందుల, మైదుకూరు నియోజకవర్గాల్లోని మండలాల్లో అధికశాతం ప్రధాన ఉద్యాన పంటల్లో అంతర పంటలుగా వ్యవసాయ, ఉద్యాన పంటలను అధికంగా సాగు చేస్తున్నారు. అధికంగా ఉద్యాన పంటలైన పండ్ల తోటల్లో.. అంతర పంటగా వ్యవసాయ పంటలైన కంది, మినుము, పెసర,



తదితర పంటలతో పాటు.. ఉద్యాన పంటలైన కూరగాయలు, పూల తోటలు, ఆకు కూరలు పండిస్తున్నారు. వీటితోపాటు మరోవైపు పశుగ్రాసాన్ని కూడా సాగుచేస్తూ.. పాడి పశువుల దానా కోసం పెట్టుబడి ఖర్చును కూడా తగ్గిస్తున్నారు. ఈ స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా.. రోజువారీ దిగుబడి, మార్కెట్ లో రోజువారీ ఆదాయంతో పాటు ఇంటి అవసరాలు అన్నీ తీరుతాయి.

**బహుళ ప్రయోజనాలు :** వాతావరణం ఎప్పుడు మారుతుందో తెలియదు. ప్రతికూల పరిస్థితులు ఎలా ముంచుకొస్తాయో ఉహించలేం.. ఏ తెగులు ఎప్పుడు, ఏ పంటను ఆశిస్తుందో అంచనా వేయలేం.. ఎంతనష్టం కలిగిస్తుందో బేరీజు వేయలేం.. వీటన్నింటికీ ఒక్కటే పరిష్కారం. అంతర పంటలతో భూములకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రెండు పంటల ఆదాయం వల్ల రైతులకు ఆర్థిక భరోసా పెరుగుతుంది. ప్రతికూల పరిస్థితుల్లో ఒక పంట అయినా చేతికి వస్తుంది. భూమిలో పోషకాల వినియోగం తగ్గుతుంది. కలుపు బెడద తప్పుతుంది. నేలకోతకు ఆస్కారం ఉండదు. భూసారాన్ని కాపాడుకోవచ్చు. నత్రజని శాతం పెరుగుతుంది. పప్పుధాన్యాల సాగుతో భూసారాన్ని మరింత పెంచుకోవచ్చు. ప్రధాన పంటలను ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు. సహజవనరులను ఎక్కువ మొత్తంలో వినియోగించు కోవచ్చు. ఎరువుల వినియోగం తగ్గుతుంది. ప్రధాన పంటపై ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు.

**అంతర పంటలతో మెరుగైన ఫలితాలు..!**
**- టీ. నారాయణమ్మ, రైతు, వేంపల్లె రూరల్**

వ్యవసాయం అంత లాభసాటి గా లేక పోయినప్పటి కి భూమిని నమ్మిన రైతుగా అనేక పంటలు వేసి నష్టాలను చవి చూస్తున్నాం. అంతర పంటల వల్ల కొంత మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. మాకు ఉన్న 3.5 ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో 350 చీనీ చెట్లను పెంచుతున్నాను. ఇప్పటికీ చీనీ చెట్లకు నాలుగు సంవత్సరాలయింది. చెట్టుకు చెట్టుకు ఉన్న ఖాళీ స్థలం అంతర పంట వేసుకోవడానికి అనుకూలంగా ఉండడంతో.. స్వల్పకాలిక పంటగా మినుము వేశాను. దాంతో పాటు పూల మొక్కలు, ఆకు కూరలు, కొత్తిమీర తదితర 10 రకాల పంటలను సాగు చేస్తున్నాను. చీనీ చెట్లు కుడా కాపు పట్టాయి. నా ఇంట్లో కూరగాయలు కొనాల్సిన పనిలేదు. ఇంకా మార్కెట్ లో కూడా అమ్ముతున్నాను. సేంద్రియ వ్యవసాయంతో పండించిన కూరగాయలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. పొట్టేళ్ళు, గేదెలకు కూడా పచ్చిక దానా సరిపోతోంది. చుట్టూ అరటి చెట్లు కూడా వేసాను. స్వల్పకాలిక పంటలు వేయడం వల్ల తక్కువ సమయంలోనే అంతర పంట దిగుబడి లాభం.. మరో పంట పెట్టుబడికి నగదుగా సమకూరుతుంది. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఐసిఆర్ పి గా పని చేస్తూ మా గ్రామంలోని చాలామంది రైతులకి ప్రకృతి వ్యవసాయం పై ప్రోత్సాహాన్ని అందిస్తున్నాను. నా ద్వారా మా చుట్టు పక్క గ్రామస్థులు కూడా.. అంతర పంటలను ప్రకృతి సాగు విధానంలో పండిస్తున్నారు. మా వారితో కలిసి కూలీలు లేకుండా పంటలను చేసుకుంటున్నాం. ఒక్క కుమారుని ఇంజనీరింగ్ చదివించాం, ఉద్యోగంలో కూడా స్థిరపడ్డాడు. వ్యవసాయ అధికారుల సలహాలు, మెలకువలు పాటిస్తూ, భూమిని నమ్ముకుని సహజ పద్ధతిలో సాగుబడి చేస్తున్నాం.. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం.

**- టీ. నారాయణమ్మ, రైతు, వేంపల్లె రూరల్.**



**జిల్లాలో అంతర పంటల సాగును ప్రోత్సహిస్తున్నాం**
**జిల్లా కలెక్టర్ : శ్రీధర్**



రైతులు ఒక పంటతోనే కాకుండా అంతర్ పంటలను పండించడం ద్వారా అధిక లాభాలను పొందే మెలకువలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ దిశగా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

# చల్లా రాజగోపాల్ యాదవ్‌కు శ్రీవారి పవిత్ర ప్రసాదం అందజేత



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ ఆవుల వేణుగోపాల్ యాదవ్, మద్దిగారి వేణుగోపాల్, బొబ్బూరి రాముడు తదితరులు ఆదివారం ఇటీవల ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన చల్లా రాజగోపాల్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు, శాలువా కప్పి సత్కరించి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదంను ప్రత్యేకంగా అందజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు రాజగోపాల్ యాదవ్ పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం మరియు ఆ సేవలకు కావాల్సిన శక్తిని ప్రసాదించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేద రెడ్లకు తోడ్పాటుగా సంఘాలు పనిచేయాలి

### పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలి


### అఖిల భారత రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాలలో ఉన్న పేద రెడ్లకు తోడ్పడుగా ఉండి, అలాగే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం రెండురాష్ట్రలలోని అన్ని రెడ్డి సంఘాలు పనియాలని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణలోని హైదరాబాదులో అవర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, సంస్థ నిర్వహించిన ఆల్ ఇండియా రెడ్డి ఆర్గనైజేషన్ కాన్ఫరెన్స్ కార్యక్రానికి దేశంలోనే అన్ని రాష్ట్రాల నుంచి అన్ని రెడ్డి సంఘాల వారు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఆయా సంఘాలు మన రెడ్డి కులస్తులకు చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డులు , షీల్డ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.బి. ఆర్.ఎస్ చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఏ. బి. ఆర్. ఎస్ కి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును గోపాల్ రెడ్డి చేతుల మీదుగా రెడ్డి అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి లు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు శకుంతలరెడ్డి మాట్లాడుతూ ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదు ఇది మన రాష్ట్ర,అన్ని జిల్లాల టీం మొత్తం కలిసి కట్టుగా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇచ్చిన అవార్డు అని అన్నారు. ఏ.బి.ఆర్. ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ సభ్యులందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక అభినందనలు అని కమిటీ సభ్యులకు తెలిపారు.

# వ్యావహారిక భాషా మహోన్నత్యాన్ని చూపిన ఆధునిక యుగకర్త గురజాడ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: వ్యావహారిక భాషా మహోన్నత శక్తిని దేశానికి చూపిన ఆధునిక యుగకర్త గురజాడ అని ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం గురజాడ అప్పారావు 109వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా వారు గురజాడ చిత్రపటానికి కుసుమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ హేతువాది అయిన గురజాడ అప్పారావు గారు తన రచనల ద్వారా సంఘసంస్కరణకు పూనుకున్నారని, ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం, తానే కూర్చుకున్న ముత్యాల సరాలు ఛందస్సులో రాసిన కన్యక, లవణరాజు కల, పూర్ణమ్మ, దేశభక్తి గేయ రచన, దిద్దుబాటు కథానిక ప్రజలను ఎంతో ఆలోచింపజేశాయని వివరించారు. నీలగిరి పాటల ద్వారా గురజాడ ప్రకృతి ప్రేమికుడని కూడా తెలుస్తున్నదని, కొత్త పాతల మేలు కలయికతో గురజాడ నవ్య సాహిత్యానికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు పంచగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయ నాయకులు సుబ్బారెడ్డి, ఆంజనేయులు, షేక్షావల్లి, కేరోజి, డాక్టర్ అబ్దుల్ కలాం భవన నిర్మాణం కార్మిక సంఘం కార్యదర్శి పద్మా వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉపకారవేతన ప్రతిభా నమూనా పరీక్ష విజయవంతం

### ప్రతిభా నమూనా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలకు కొలమానాలు - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రతిభాపాటవాలు గల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, మట్టిలో మాణిక్యాలైన ఇటువంటి విద్యార్థుల ప్రతిభకు సాన పెట్టి, సుశిక్షితులైన ఉపాధ్యాయులు సరైన రీతిలో తర్ఫీదునిస్తే, మన కడప జిల్లాకు చెందిన శ్రీచరణి లాంటి అత్యున్నత ప్రతిభావంతులు, అసాధారణ దీక్షాదక్షులు వెలుగులోకి వస్తారని, అందులో భాగంగా, దివంగత మహానేత వైయస్సార్ ఆశయాలైన విద్య, విలువలు, విశ్వసనీయత అనే పునాదులతో ఆవిర్భవించిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి జాతీయ ఉపకార ప్రతిభానమూనా పరీక్షలు నిర్వహించి, ప్రతిభకు పట్టం కట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అసోసియేషన్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సికె. వెంకటనాథరెడ్డి మార్గదర్శకత్వంలో పులివెందుల రీజియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అహోబిలపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన NMMS ప్రతిభా నమూనా పరీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, విశిష్ట అతిథి మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పతో కలిసి మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ బ్రోచర్ ను ఆవిష్కరించి, ప్రతిభ నమూనా పరీక్ష ప్రశ్న పత్రాన్ని రిలీజ్ చేసి, పరీక్షను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి 15వేల రూపాయలు, లింగాల మండల విద్యాశాఖ అధికారి చందా విశ్వనాథరెడ్డి 2500, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగారెడ్డి అమర్నాథ్ రెడ్డి 2500 ప్రతిభా నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారులిఈ కార్యక్రమం హాజరైన పిల్ల లకు, ఉపాధ్యాయులకు గౌరవ కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ అవినాష్ రెడ్డి దాదాపు 750 మందికి భోజన సౌకర్యం కల్పించారు. జాతీయ ఉపకార వేతన ప్రతిభా నమూనా పరీక్షకు నియోజకవర్గంలోని వివిధ హైస్కూళ్లలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 524 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సీనియర్ ఉపాధ్యాయుడు గుజ్జుల కృష్ణారెడ్డి నేతృత్వంలో సాంకేతిక నిపుణుల బృందం మూల్యాంకనం నిర్వహించి విజేతలను ప్రకటించారు. పులివెందుల గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఎస్. హిమశ్రీ మొదటి బహుమతి సాధించి 5వేల రూపాయలు, చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె హైస్కూల్ విద్యార్థులు జి. వరుణ్ తేజ్, జి. మైథిలి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి 3వేలు,2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు పొందారు. మరో 20 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, రామచంద్రారెడ్డి, అహోబిలపురం హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పి ఆర్ టియు, ఎస్‌టియు, ఏపీటీఎఫ్ తదితర సోదర సంఘాల నాయకులు, వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటనాథరెడ్డి, అమర్నాథరెడ్డి, సురేష్ రెడ్డి, రఘునాథరెడ్డి, జగన్, ప్రభాకర్ రెడ్డి వెంకటరెడ్డి, చలమారెడ్డి, మదార్, తదితరులు పాల్గొన్నారు.




# చెక్కభజనలో సగిలి భజన పుల్లయ్య సతీమణికి మదనపల్లి జైసింధూరి అవార్డు

కలసపాడు మేజర్‌న్యూస్: మండలంలోని హృదయ పేట గ్రామానికి చెందిన సగిలి పుల్లయ్య చెక్కభజన కళాకారుడు ఇటీవల మరణించి నప్పటికీ ఆయన చెక్కభజనలో ఆరితేరిన కళాకారుడు గా కడప జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందినవారు సీనియర్ హంస అవార్డు మరియు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన శ్రీ భజన పుల్లయ్య సేవలను గుర్తించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన సతీమణి శ్రీమతి అయ్యవారమ్మ కు మదనపల్లి జై సింధూరి ఎంటర్ప్రైజెస్ వారు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లిలో జైసుందరి ఎంటర్ప్రైజెస్ ఆడియో రికార్డింగ్ మొదలు పెట్టినప్పుడు చక్కటి మధురమైన పల్లె జానపద గీతాల బాణీతో సీతారామ చెక్కభజనలు పాటలు రాయలసీమ ప్రజల గుండెల్లో నిలిచి పోయే విధంగా తన ప్రతిభ కనబరిచిన భజన పుల్లయ్య సేవలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు తో పాటు ఆయనకు అందవలసిన సన్మాన కార్యక్రమం తన శ్రీమతి గారైన సగిలి అయ్యవారమ్మ ను ఘనంగా సన్మానించారు. చెక్కభజనలో అనేక వందల క్యాసెట్ లలో పాటలు పాడి అందరి గుండెల్లో నిలిచిపోయిన గొప్ప కళాకారుడు. శ్రీ ఎస్



.భజనపుల్లయ్య అని పలువురు పేర్కొంటున్నారు అందుకే ఆయన సతీమణి అయ్య వారమ్మను పిలిపించి కళాకారులందరి సమక్షంలో శాలువా ,మేమంటో లిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్యాస్ స్టవ్ ప్రమాదంలో మహిళ మృతి

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం దాసరిపల్లె గ్రామానికి చెందిన కోనేటి నాగమ్మ వయస్సు 72 సం"లు. ఆమె శనివారం మధ్యాహ్నం గ్యాస్ స్టవ్ పై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చీరకు అంటుకొని ఒళ్లంతా కాలిన గాయాలతో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుండి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అనంతరం ఆమె చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు ఆమె మనవడు వెంకటనారాయణ ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కమలకూరు ఆనకట్టను పరిశీలించిన బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా దూసుకొస్తున్న దిత్వా తుఫాను నేపథ్యంలో అట్లూరు మండలంలో శనివారం రాత్రి నుండి వర్షం కురుస్తుండడంతో ఆదివారం అట్లూరు మండలం లోని కమలకూరు ఆనకట్టను బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ఇరిగేషన్ డిఇఇ తో కలిసి సందర్శించి నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వాగులు, నదులలోకి ఎవరూ దిగకూడదని కోరారు. పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు



# ప్రశాంతతకు నిలయం - సర్వ ప్రజల ఆలయం

## పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో పనులు కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం చర్చి ఉన్న 6 ఎకరాల 23 సెంట్ల స్థలాన్ని 1861 సంవత్సరంలో రెవరెండ్.జోసఫ్ హిగిన్స్, బేసిల్ వుడ్ అనే మిషనరీలు 10 రూపాయలతో కొన్నారు. కొన్న స్థలంలోనే బోద కొట్టంతో ఇల్లు నిర్మించి దాన్ని సువార్త ఎదిగి ప్రదేశంగా చేశారు. ఈ చర్చిని నాటి చెన్నపురి (నేటి చెన్నై) 4 అధ్యక్షులు రైట్ రెవరెండ్ ఫ్రెడిక్ జెల్ పునాది 5 డిసెంబర్ 1884 తేదీ పునాది వేసినారు. రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ (ఇంగ్లాండ్) ఆధ్వర్యంలో 3 డిసెంబర్ 1887 న పూర్తిచేశారు. దేవాలయం కట్టడానికి 3 సంవత్సరాలు పట్టింది. ఈ చర్చిని 3 డిసెంబర్ 1887 తేదీన మొట్టమొదట ప్రతిష్ట చేసి పరిశుద్ధ. పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయం అని నామకరణం చేశారు. అప్పటి నుండి ఏటా డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రతిష్ట పండుగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ చర్చికి దక్షిణ భారతదేశంలో ఒక ప్రత్యేకత ఉంది. చర్చి తిరుణాల కు రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మొక్కుబడులు చెల్లిస్తారు. ఈ చర్చి నంద్యాల డయాసిస్ పరిధిలో ఉంది. ప్రస్తుతం నంద్యాల అధ్యక్ష మండల పీఠాధిపతులు గా కలసపాడుకు చెందిన రైట్ రెవరెండ్ సంతోష్ ప్రసన్నరావు కొనసాగుతున్నారు.





# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు

## ప్రజల కోసం నిరంతర పర్యవేక్షణలో సి.ఐ. బాలమద్దిలేటి, యస్.ఐ. శ్రీనివాసులు రెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ఏర్పడిన దిత్వా తుఫాను ఇప్పటికే శ్రీలంకలో భారీ ప్రాణ నష్టం సృష్టించింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు అంతటా జనజీవనం స్తంభించిపోయి, రహదారులు%-%కాలువలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రజలు అత్యవసరంగా తమ ఇళ్లకే పరిమితమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం, ఇప్పుడు ఈ తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలను ఎక్కువగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు, పోలీస్ శాఖకు ఇప్పటికే సూచనలు జారీ చేసింది.అదే దిశగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో చింతకొమ్మదిన్నె మండలం బుగ్గవంక పరిసర ప్రాంతాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, మండల పోలీస్ అధికారులు కలిసి పర్యవేక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాలను గుర్తించి, ప్రజల కోసం నిర్వాసిత కేంద్రాలు, మౌలిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా జై.కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ఊటుకూరు మండల పరిషత్ హై స్కూల్, క్రిష్ణాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లను అత్యవసర ఆశ్రయ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ సమన్వయంతో ప్రతి గ్రామంలోని సచివాలయ సిబ్బందిని కూడా రంగంలోకి దించారు. ప్రజలకు 24 గంటలు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు ప్రారంభించారు. చింతకొమ్మదిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి మాట్లాడుతూ, "తుఫాను సమయంలో ప్రజల ప్రాణ ఆస్తి భద్రతకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తాయి" అని ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఎన్డీఆర్ఎఫ్ బృందం ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు 29 మంది కానిస్టేబుల్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసర సమయాల్లో క్రింది టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు:

112 అత్యవసర సహాయం

1070 విపత్తు సహాయ హెల్ప్‌లైన్

1800-425-0101 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ


ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె పోలీస్ సిఐ బాలమద్దిలేటి, స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిఖిలేష్ యాదవ్, హెడ్ కానిస్టేబుల్ అవినాష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అంధకారంలో అశోక్ రెడ్డి విద్యాసంస్థలు

## కరెంట్ బిల్ చెల్లించలేదని లైన్ కట్ చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని ఓబులాపురం వద్ద ఉన్న అశోక్ రెడ్డి విద్యాసంస్థల్లో కరెంట్ బిల్లు చెల్లించలేదని అరుగంటలు చీకటిలో విద్యార్థులు ఉన్నారని అశోక్ రెడ్డి విద్యాసంస్థ కరస్పాండెంట్ అమర్నాథరెడ్డి తెలిపారు. వివరాల్లోకెళ్తే మండలంలో కమర్షియల్ లైన్ ఉన్న ఏకైక విద్యాసంస్థ మాదేనని, ఇందులో మూడు నెలలు జూన్ నుండి ఆగస్టు వరకు" 0 "యూనిట్లు వచ్చినట్లు లైన్ ఇన్స్పెక్టర్ బిల్లులు చూపించారు. తదుపరి నెల సెప్టెంబర్ అక్టోబర్ బిల్లులో 1750 యూనిట్లు కరెంటు కాలిందని చూపించడంతో యాజమాన్యం అర్థం కాని స్థితిలో లైన్ ఇన్స్పెక్టర్ను వివరణ అడిగారు. ఈ విషయంపై లైన్ ఇన్స్పెక్టర్ ఏఈ మాట్లాడుతూ , మేము వచ్చినప్పుడు పాఠశాల మూసి ఉండడంతో డోర్ లాక్ కొట్టి వెళ్ళామని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై కస్పాండెంట్ మాట్లాడుతూ జూన్ జూలై ఆగస్టు ఈ మూడు నెలలు పాఠశాలలు బాగా జరిగే రోజులు అయితే ,మీరు పాఠశాలలు జరిగే రోజు రాకుండా ఆదివారమే ఎందుకు వచ్చారు. వచ్చినా కూడా, మీటర్లన్నీ మీకు అందుబాటులోనే ఉంటాయి కదా! మీరు ఎందుకు కరెంట్ రీడింగ్ తీసుకోకుండా డోర్ లాక్ చేసుకుని వెళ్లారు. అంటే ఇక్కడ ఏదో మతలబ్ జరుగుతుంది. దీనికి మీరు సమాధానము చెప్పాల్సి ఉంది అనడంతో వెంటనే ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్ కలసి పాఠశాలకు ఆరు గంటలు లైన్ కట్ చేసి పిల్లలను చీకటిలో ఉంచగా వారు భయాందోళనకు గురి అయ్యారు. విద్యుత్ అధికారులు చేసిన తప్పుకు యాజమాన్యం వారు బలి కావాలా! పిల్లలను చీకట్లో ఉంచుతారా! మూడు నెలలు జీరో యూనిట్లు వచ్చినప్పుడు ఏ ఈ ,కానీ డి ఈ ,కానీ సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు. ఎందుకు జీరో యూనిట్ వచ్చిందని ఆలోచించరా? మీరు చేసే పనుల వల్ల మా సంస్థల పరువు తీస్తున్నారు మీ మీద పరువు నష్ట దావా వేసేందుకు సిద్ధంగా ఉన్నాన ని ఆయన అన్నారు. మేనేజ్మెంట్ bhi లేని సమయంలో బీఈడీ కాలేజీ ,హాస్టల్ మరియు స్కూల్లో విద్యార్థులు చదవకుండా, కరెంట్ కట్ చేస్తారా? ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





NAME:MUMMADIREDDY,AMARNATH REDDY
================================
ARREARS AMOUNT: 0
CURR MONTH DEMAND: 5000
A.C.D AMOUNT: 0
RECONNECTION FEE: 0
AGL AMOUNT: 0
PAY MODE:C-
BANK NAME:
DATE:31-08-2025
================================

# నేడు మడకలవారి పల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం



గోపవరం మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిలి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా రేపు అనగా 01/12/2025 సోమవారం ఉదయం 6.00 గంటలకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కలదు ఈ కార్యక్రమానికిలి లిబద్వేల్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి గారునాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొంటారు

## నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కడప డిఎస్పి వెంకటేశ్వర్లు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** దిత్వ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కడప నగరంలోని రానున్న రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు కోరారు. నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆయన పలు సూచనలు చేశారు. అత్యవసరం అనుకుంటేనే బయటికి వెళ్లాలని లేనిపక్షంలో ఇంటికి పరిమితం కావాలని ఆయన కోరారు. అవసరం నిమిత్తము బయటికి వెళ్ళినప్పుడు నీటితో నిండిన రహదారులు వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దని, విద్యుత్ తీగలు దగ్గరగా వెళ్ళవద్దని, ఏవైనా డ్రైనేజ్ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలపాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు వయోవృద్ధులు బయటకు వెళ్ళవద్దని డి.ఎస్.పి తెలిపారు. తుఫాను ప్రభావం వల్ల నదులు వాగులు పొంగిపొర్ల అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. స్థానిక అధికారుల హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వరద నీరు ఇళ్లల్లోకి చేరే అవకాశం ఉంటే ముందుగానే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని. పశువులను ఎత్తైన ప్రదేశాలలో ఉంచాలని కోరారు. పోలీసులు ప్రజల ప్రాణ ఆస్తి రక్షణ కోసం ఎప్పుడు సిద్ధంగా ఉంటారని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. భారీ వర్షాలకు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే కడప కంట్రోల్ రూమ్ 08562 - 246344, 112 నెంబర్లకు తెలియజేయాలని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు సూచించారు.

## ఘనంగా వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం

### వాల్మీకులను ఎస్టీలలో చేర్చాలి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల లోని మదర్ తెరిసా ఫౌండేషన్ హాల్ నందు ఆదివారం వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. వాల్మీకులందరికీ కలిపి బోయాలను ఎస్టీలోకి చేర్చాలని ఎం వి ఆర్ ఎఫ్ నాయకులు బోయపులికొండ న్న, ఉగ్ర నరసింహులు, బాల రంగయ్య, డోన్ నుంచి అధికారి ప్రతినిధి యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నంద్యాల నుండి కలవపట్ల వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ప్రతాప్ మరియు స్థానిక వాల్మీకి నాయకులు మాయలూరి అశోక్, నర్సిపల్లె పుల్లయ్య, మాయలూరి బాలయ్య తదితర నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్ర రవి ప్రకాష్ రెడ్డి లు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర నాయకులు బోయ పులికొండ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కలసపాడు,కాశినాయన మండలాల వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

## అధ్యాపకురాలు చెన్నా సుమలతకు డాక్టరేట్

### బి.మఠం వాసికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం



**బి. మఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలం నరసన్నపల్లె గ్రామానికి చెందిన చెన్నా సుమలత గౌరవ డాక్టరేట్ పొందినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె కర్నూల్ లోని పాఠశాల నందు భౌతిక శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తోంది. సుమలత విజయవాడలోని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భౌతిక శాస్త్ర విభాగం నందు ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజ్ ఇన్ స్ట్రక్చరల్ బ్యూమినిసెన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ డైస్పోజియం టెర్బిజియం అయాన్స్ డోప్డ్ జింక్ బిస్మత్ బేరియం బోరో ఫ్లోరో టెల్యూ రైట్ గ్లాస్సెస్ ఫర్ లేజర్ అప్లికేషన్స్. అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం వారు సుమలతకు డాక్టరేట్ ప్రధానం చేసి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై తాను పరిశోధనలు చేసి తన తల్లిదండ్రులు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. సుమలత డాక్టరేట్ పొందడం వల్ల గ్రామంలోని ప్రజలు స్నేహితులు పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు..

## రైతుల ధాన్యం వెంటనే కొనండి

## రైతులను రోడ్డెక్కించే పాలన వద్దు


### వైసీపీ జిల్లా బీసీసెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వ్యవస్థ కుదేలవడంతో రైతులు తీవ్రమైన అనిశ్చితిలో ఉన్నారని వైసీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన ధాన్యం అమ్ముకోలేని పరిస్థితి వల్ల రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోగోనె సంచులు లేకపోవడం,ధాన్యం వర్షానికి తడవకుండా తర్పాలిన్లు అందుబాటులో లేకపోవడం, ధాన్యం కేంద్రాల మొత్తం నిర్వహణ దళారుల చేతుల్లోకి వెళ్లిపోవడం, రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రైతులకు చేసిన సేవలను ఈ సందర్భంలో ఆయన గుర్తుచేశారు. సీఎం అయిన రోజునుంచే రైతు కుటుంబాల కోసం రైతు భరోసా, నిష్పక్షపాత కొనుగోలు విధానం, రైతులకు డబ్బు నేరుగా ఖాతాలో జమ చేసే ధోరణి ద్వారా జగన్ అన్నదాతలకు అండగానే నిలిచారని పేర్కొన్నారు. జగన్ పాలనలో రైతు విలువ పెరిగిందని ఇప్పుడు ప్రభుత్వం రైతుల నడుం విరిచే పరిస్థితి సృష్టించకూడదు" అని ఆయన హెచ్చరించారు. రైతులను ఇలాంటి క్లిష్ట సమయంలో ఆదుకోవడం అత్యవసరమని, వారు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని వైసీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బారాయుడు యాదవ్ డిమాండ్ చేశారు.

## నరసింహులు పార్థివ దేహానికి

## నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని తంబాబావి వీధికి చెందిన రాళ్లపల్లి నరసింహులు మాజీ ఉపసర్పంచ్ మరియు వైసిపి సీనియర్ నాయకులు తండ్రి నరసింహులు 100 సంవత్సరాలు. ఆదివారం తెల్లవారుజామున చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, రాజీవ్ భాషా, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, చెన్ను రాజశేఖర్, ఎంపీటీసీ ఇసాక్, గుర్రప్ప,మరియు వైసీపీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అలాగే వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజక వర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి నరసింహులు మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాలకు అంతమ సంస్కరణలకు

## అండగా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రాయప్ప అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపో వడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబ హన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, గంగాధర్, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యు లు సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తొలి విషాద నాటక కర్త 'ధర్మవరం'

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ధర్మవరం రామకృష్ణమాచార్య రచించిన 'విషాద సారంగ ధర' తొలి తెలుగు స్వతంత్ర విషాద నాటకమని, ఇది 1887లో రాయబడి అదే సంవత్సరం బళ్లారిలో ప్రదర్శింపబడిందని, ఆయన తెలుగు నాటక రంగ చరిత్రలో అద్వితీయమైన స్థానాన్ని సంపాదించి గద్వాల మహారాజుచే 'ఆంధ్ర నాటక పితామహులు'గా కీర్తింపబడ్డారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడప స్థానిక రాజీవ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు ధర్మవరం వారి 113వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రచనలో ధర్మవరం వారు చేసిన ప్రయోగాలు అన్నీ, ఇన్నీ కాదని నాటకాల్లో నటుల్ని దృష్టిలో పెట్టుకుని పాత్రని రూపొందించే సంప్రదాయానికి తెరతీసింది, నాటకాల్లో పద్యాలకు,పాటలకు స్థానం కల్పించింది కూడా ఆయనేనని, ధర్మవరం వారు నాటక కర్తకనే కాకుండా విలక్షణమైన నటుడని, ఆయన పాదుకా పట్టాభిషేకంలో దశరథుని పాత్ర పోషిస్తే దుఃఖాన్ని ఆపుకోలేక ప్రేక్షకులు ఏడ్చేవారని, పిఠాపురం మహారాజు వీరిని బంగారు పథకంతో సత్కరించారని, చివరి శ్వాస రంగస్థలం మీద గాని లేక తన వృత్తి అయిన న్యాయస్థానంలో గాని జరుగుతుందని మిత్రులతో అనేవారని ఆయన చెప్పినట్లే కోర్టు హాలు లోనే తుది శ్వాస వదిలారని అన్నారు. ప్రసిద్ధ రంగస్థల కళాకారులు దేవరశెట్టి గంగయ్య ప్రసంగిస్తూ అయన ఉన్మాద రాఘవ ప్రేక్షణీయం నాటకంతో మొదలుపెట్టి 30 పైగా నాటకాలు రాశారని, చిత్రనళీయం,పాదుకా పట్టాభిషేకం, విషాద సారంగధర, బృహన్నల, ఉషా పరిణయం, చిరకారి,వరూధిని తదితర ఎన్నో గొప్ప నాటకాలు రాశారని, ప్రతి నాటకం లో గొప్ప సామాజిక సందేశం ఇచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్మోనిస్టు ఎడవల్లి రామలింగయ్య, తపలిస్ట గంగయ్య, రంగస్థల కళాకారులు బాల ఓబయ్య, ప్రకాష్ శర్మ, డి.వెంకట సుబ్బయ్య, శ్రీనివాస రాజు, రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

## దిత్వా తుఫానుతో

## అన్నదాతలకు తప్పని అవస్థలు

### ఆందోళన చెందుతున్న రైతులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ వల్ల వంటలు పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.దువ్వూరు మండలం వ్యాప్తంగా రైతులు వరి,ఉల్లి, మినుము, మొక్కజొన్న, పసుపు, అరటి, వంటి పలు పంటలు సాగు చేశారు. ఆగస్టులో సాగు చేసినటువంటి పంటలు ఏకతాటిగా రెండు నెలలు కురిసినటువంటి వర్షాలకు పలు పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వచ్చింది. మినుము, ఉల్లి పంటలు వర్షానికి దెబ్బతినడంతో మరలా పంటలు సాగు చేశారు . ఈ వర్షాలను తట్టుకొని వరి పంట బాగా పండి దిగుబడి వస్తుందని రైతులు ఆశపడినప్పటికీ ఈ దిత్వా తుఫాను వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. పది రోజులకు కోతకు వచ్చే వరి ఈ వర్షానికి నేలకొరిగి పండిన పంట మొలక ఎత్తుతాయని రైతులు దిగులు చెందుతున్నారు. ఏదేమైనా ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఏ పంట పెట్టినా చేతికి రావడం లేదని రైతులు వాపోతున్నారు.